## మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి



ప్రిన్సిపాల్ విష్ణుప్రియ

కందుకూరు, జనవరి 7 : నెదునూరులో గల మండల మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విష్ణుప్రియ తెలిపారు. మం గళవారం ఆమె మాట్లాడుతూ.. 2025-26వ సంవత్సరానికిగానూ 6 నుంచి 10వ తరగతిలో ప్రవేశం కోసం ఫిబ్రవరి 28లోపు ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో (http// telangnnmsa.cgg.gov ) దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ. బీసీ , ఈడబ్ల్యూస్ విద్యార్థులకు రూ.125, ఇతర విద్యార్థులకు రూ.200లు ఆన్‌లైన్‌లో పరీక్ష ఫీజు చెల్లించాలని కోరారు. పరీక్షలకు సంబంధించిన ఆల్‌టికెట్లను ఏప్రిల్ 3నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఆరవ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 13న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7వ నుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రచయితలు, మేధావులపై పెరుగుతున్న దాడులు

ముషీరాబాద్, జనవరి 7: తెలంగాణ రాష్ట్రంలో కొన్ని రోజులుగా ప్రగతిశీల రచయితలు, మేధావులు, ఉపాధ్యాయులపై మతోన్మాద గుండాల దాడులు పెరిగిపోతున్నాయ ని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి పి.సూర్యం అన్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో కొంత మంది ఉన్మాదులు వీక్షణం సంపాదకులు వేణుగోపాల్‌పై దాడి చేయడం అత్యంత దుర్మార్గమని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడిని ప్రజాస్వామికవాదులు ఖండించాలని, బెదిరింపు కాల్స్, సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేయడం శోచనీయమన్నారు

# సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే బలాల



పాత మలక్‌పేట డివిజన్‌లోని శంకర్‌నగర్ బస్తీలో పర్యటిస్తున్న మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, అధికారులు

మలక్‌పేట, జనవరి 7 : పాత మలక్‌పేట డివిజన్‌లోని శంకర్‌నగర్ బస్తీలో మెరుగైన వసతులు కల్పించనున్నట్లు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. జీహెచ్‌ఎంసీ వివిధ శాఖల అధికారులతో కలిసి మంగళవారం బస్తీలో పర్యటించిన ఆయన.. బస్తీవాసులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీని ఆనుకొని ఉన్న శంకర్‌నగర్‌లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వసతి, విద్యుత్ దీపాలు, కమ్యూనిటీహాల్, బస్తీ దవాఖాన వంటి వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. అపరిశుభ్రతకు తావులేకుండా తగిన చర్యలు తీసుకుంటామని, ఈగలు, దోమల వ్యాప్తి జరగకుండా లార్వా నిర్మూలన కోసం రసాయనాలు పిచికారి చేయించడం జరుగుతుందన్నారు.

బస్తీలోని పార్కులు, ప్లే గ్రౌండ్లను అభివృద్ధి పరచి కాలనీవాసులకు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికిగానీ, డివిజన్ అధ్యక్షుడు షఫీ దృష్టికిగానీ తెస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షఫీ, వాటర్‌వ ర్క్స్ మలక్‌పేట సబ్ డివిజన్ డీజీఎం సయ్యద్ హష్మత్ అలీ, డీఈ, ఏఈ, విద్యుత్‌శాఖ సి బ్బంది, నాయకులు పాల్గొన్నారు.

### రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సైదాబాద్, జనవరి 7 : బస్తీల్లో నివసించే పేద ప్రజల ఇబ్బందుల ను సత్వరమే పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. మంగళవారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని శంకేశ్వరబజార్‌లో 14.70 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ కొత్త కాపు అరుణారవీందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా తాగునీటి, డ్రైనేజీ రోడ్లను పూర్తిస్థాయిలో పరిష్కరించి కొత్తగా సీసీ రోడ్లను వేయ డం జరుగుతుందన్నారు. అదే విధంగా స్థానికంగా మహిళలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణారవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బస్తీలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని, అప్పుడే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ శ్రవణ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహర్, జీహెచ్‌ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, విద్యుత్ ఏడీఈ వినోద్, స్థానికులు నాగరాజ్, అశోక్, కిశోర్, సత్యనారాయణ, చంద్రయ్య, తదతరులు పాల్గొన్నారు.

## మల్లన్న కల్యాణోత్సవానికి జోరుగా ఏర్పాట్లు



మల్లన్నస్వామి ఆలయం వద్ద జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి , అధికారులు

సైదాబాద్, జనవరి 7 : సైదాబాద్ డివిజన్, కరణ్‌బాగ్ కాలనీలోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో శనివారం నుంచి మూడు రోజులపాటు మల్లన్నస్వామి కల్యాణోత్సవ జాతర కొనసాగుతుందని, ఇందుకు పనులు చేపడుతున్నామని స్థానిక కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె.. ఆలయంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ..కల్యాణోత్సవాన్ని తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, జలమండలి శ్రవణ్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహర్, నాయకులు నాగరాజు, రాజేశ్, సాయిలు, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

హయత్‌నగర్, జనవరి 7 : అక్రమంగా నిల్వ ఉంచిన 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కేంద్రంలోని టాటా సర్వీసింగ్ వెనక నున్న ఏషియన్ రెడ్డికి చెందిన ఒక రూములో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని .. అక్రమంగా నిల్వ ఉంచిన 40 బస్తాలు(20 క్వింటాళ్లు)ను స్వాధీనం చేసుకున్నారు. వాటిని పవర్ సంతోశ్, పవర్ నెహ్రూలు కలిసి చుట్టుపక్కల కాలనీల్లో తక్కువ ధరకు కొనుగోలుచేసి అధిక ధరకు విక్రయించేందుకు గదిలో భద్రపరిచినట్లు తేలింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శబరి యాత్రకు అయ్యప్ప స్వాములు ..



అయ్యప్పస్వాములు మండల కాలం దీక్షలు పూర్తి చేసుకుని గురుస్వామి పల్లె మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్బీనగర్ నుంచి కేరళలోని శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనం కోసం ఇరుముడులను ధరించి బయలుదేరారు. వెళ్లినవారిలో గురుస్వాములు మెండు వెంకట్‌రెడ్డి, కృష్ణ, శివనాంద్, మెట్టు మురళి, కందికంటి సాయినాథ్, మురళి, సురేశ్‌రెడ్డి తో పాటుగా పలువురు స్వాములు ఉన్నారు. – ఎల్బీనగర్, జనవరి 7

## దాడికి పాల్పడినవారిపై చర్యలు తీసుకుంటాం..




తుక్కుగూడలో జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు రాములుపై డిసెంబర్ 23న జరిగిన దాడి ఘటనను ఖండిస్తూ పలు ఉపాధ్యాయ సంఘాలు, దళిత సంఘాలు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యకు వినతి పత్రం అందజేయడంతో మంగళవారం ఆయన స్కూల్‌ను సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. దాడికి గల కారణాలపై ఆరా తీశారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి ..దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. – బడంగ్‌పేట

## హక్కుల సాధనకు ఐకమత్యంతో ముందుకు సాగాలి



తెలుగు యూనివర్సిటీ, జనవరి 2: నాయీ బ్రాహ్మణులు ఐకమత్యంతోనే హక్కులు సాధించుకోవచ్చని ట్రాన్స్‌పోర్టు అడిషనల్ కమిషనర్ సీఎల్‌ఎన్ గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి నాయీ బ్రాహ్మణ సంఘం రూపొందించిన 2025-నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సభ అబిడ్స్ తిలక్ రోడ్డులోని తెలంగాణ సారస్వత పరిషత్తులో మంగళవారం జరిగింది. ఇం దుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ నాగరాజు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులకు ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. 50 ఏండ్లు దాటిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఎల్.రాంబాబు, సంఘం సలహాదారు ఏ మూల సుధాకర్, ప్రధాన కార్యదర్శి కె.యాదగిరి, ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్, కె.శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు ఎం.రామచందర్, కె.హరినాథ్, ఏ.జయప్రభు, ఎస్.లక్ష్మీనారాయణ, చౌటకూర నగేశ్, ఎం.గురప్ప, ఎస్.భూపాల్ రాజ్, తొలి చుక్క మాధవి శ్యాంకుమార్ పాల్గొన్నారు.

## బాలల రక్షణకు సహకారం అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 7 : బాలల రక్షణ, భద్రతకు సహకారం అందించాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు.కలెక్టరేట్‌లో మంగళవారం ఆపరేషన్ స్మైల్ సమావేశం వివిధ శాఖల అధికారులతో నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. 14 ఏండ్ల పిల్లలను కార్మికులు, భిక్షాటన, అక్రమ రవాణాల నుంచి కాపాడాలని, బాలబాలికల్లో వెలుగులు నింపాలని సూచించారు. బాలల చేత పనిచేయిస్తున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ రామ్మోహన్, డీఎంహెచ్‌ఓ రాఘునాథస్వామి, పోలీస్, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి



వనస్థలిపురం, జనవరి 7 : బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. శివారు కాలనీల్లో అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. నిధుల విడుదల ఆలస్యం కారణంగా అభివృద్ధి ముందుకు సాగడం లేదన్నారు. తాము పంపిన ప్రతిపాదనలను పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు రామాయణంపై వ్యాసరచన పోటీలు



ఐఎస్ సదన్ డివిజన్, సరస్వతీనగర్ కాలనీలోని సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాలలో జనహిత సంస్కార శిక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు రామాయణంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చినవారికి సంస్కార శిక్షణ ప్రాంత ప్రముఖ్ మల్లికార్జున్, వీహెచ్‌పీ ప్రాంత కోశాధికారి లక్ష్మీశేఖర్, జగిని శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరత్నంలు బహుమతులను అందజేశారు. – సైదాబాద్, జనవరి 7

## రమణారెడ్డికి ఎడ్యుకేషన్ ఎక్సలెన్సీ అవార్డు




ప్రముఖ విద్యావేత్త రమణారెడ్డికి ఉత్తమ ఎడ్యుకేషన్ ఎక్సలెన్సీ అవార్డు దక్కింది. కొన్నేళ్లుగా విద్యారంగంలో, అత్యున్నత ప్రమాణాలతో విద్యనందిస్తున్న ఆయనను గుర్తించి జ్యూరీ అవార్డును అందజేసింది. ఐబిజ్ సంస్థ ఆధ్వర్యంలో ఈ అవార్డును శాంత బయోటెక్ ఎండీ వరప్రద్ రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ.. వైద్య విద్య సమాజానికి ఎంతో అవసరమన్నారు. తమ సంస్థల్లో నాణ్యతా ప్రమాణాలతో ఉత్తమమైన విద్యనందిస్తున్నామన్నారు. తమ సేవలు గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన జ్యూరీకి ధన్యవాదాలు తెలిపారు. అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో విద్యారంగానికి మరిన్ని సేవలు చేస్తానని అన్నారు. – ఆర్కేపురం, జనవరి 7

## సంస్కార భారతి జిల్లా అధ్యక్షుడిగా కృష్ణాదిశేషు



వనస్థలిపురం, జనవరి 7 : సంస్కార భారతి సంస్థ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా వనస్థలిపురానికి చెందిన పెంటపాటి కృష్ణాదిశేషు ఎన్నికయ్యారు. వనస్థలిపురంలో జరిగిన జిల్లా సమితి సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణాదిశేషు మాట్లాడుతూ ..నేటి యువతరంలో దేశ భక్తి, సామాజిక బాధ్యతలను అలరింపజేస్తామన్నారు. లలిత కళల ద్వారా ప్రచారం నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షులుగా అప్పారావు, సూర్యప్రకాశ్, కృష్ణ కుమారి, పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా రవిశర్మ, సహ ప్రధాన కార్యదర్శిగా సీహెచ్‌వీఆర్‌కే మూర్తి, కోశాధికారిగా చల్లా శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్, జనవరి 7 : విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్-8 డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ గడ్డిఅన్నారం బ్యాంక్ కాలనీ, 11కేవీ పర్వాత్ హాస్పిటల్, 11కేవీ జమాల్ కాలనీ ఫీడర్ల పరిధిలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ జయనగర్ కాలనీ, 11కేవీ దిల్‌సుఖ్ నగర్, 11కేవీ అరుంధతి కాలనీ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ప్రాంతాలతోపాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా శేఖర్ గుప్తా



ఆర్కేపురం, జనవరి 7 : ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా గ్రీన్‌హిల్స్ కాలనీకి చెందిన గుం డా చంద్రశేఖర్ గుప్తా ఎన్నికయ్యా రు. చంపాపేట్‌లో జరిగిన మహాసభ జిల్లా సమావేశంలో ఆయన ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ఆ ర్యవైశ్యుల సమస్యల ప రిష్కారానికి పనిచేస్తానన్నారు.అందరిలో ఐక్యత తీసుకువచ్చేందుకు, సమాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎదిగేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు.

## రైల్లో దొంగతనం..

కాచిగూడ, జనవరి 7: అజంతా రైల్లో ప్రయాణికుని బంగారు ఉం గరం, నగదును దొంగిలించారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. నిజాంపేటకు చెందిన ఆచార్యులు. అజంతారైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్యలో ఆమె బ్యాగును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. అందులో బంగారు ఉంగరం, రూ. 9,500 వేల ఖరీదైన ఫోన్ ఉన్నట్లు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు.

# టీబీ వ్యాధి నిర్మూలనపై అవగాహన




ఆయుష్‌లో టీబీ అవగాహన కార్యక్రమానికి హాజరైన అధికారులతో ఆయుష్ సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ జీపీ ప్రసాద్, తదితరులు

సైదాబాద్, జనవరి 7 : సైదాబాద్ గడ్డిఅన్నారంలోని ఆయుర్వేద వైద్య విధాన పరంపర సంస్థ (ఆయుష్)లో మంగళవారం క్షయ వ్యాధి నిర్మూలనపై వంద రోజుల విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ఆయుష్ సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ జీపీ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం (ఎన్‌టీఈపీ)లో భాగంగా తమ సంస్థ ఆధ్వర్యంలో వంద రోజులపాటు క్షేత్రస్థాయిలో ప్రజలకు క్షయవ్యాధిపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో టీబీ రోగులకు అవగాహన కల్పించాల్సిన అంశాలతోపాటు, టీబీ వ్యాధి సంపూర్ణ నిర్మూలన కోసం జరుగుతున్న లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమానికి సాంకేతిక సహ యాన్ని అందిస్తున్న డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ డాక్టర్ శ్రీగణ, రాష్ట్ర టీబీ సెల్ అధికారి జితేంద్ర హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించి, పలు అంశాలపై చర్చించారు.

ఈ కార్యక్రమం లో ఆయుష్ రీసెర్చ్ అధికారులు డాక్టర్ సాకే త్ రామ్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ అష్ఫాక్ అహ్మద్, డాక్టర్ బిశ్వ రంజన్ దాస్, డాక్టర్ క్రిస్ ఆంటోనీ, రెవెన్యూ బోర్డు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## 'హోటళ్ల'లో కుళ్లిన ఆహార పదార్థాలు

- తుక్కుగూడలో పలు హోటళ్లపై ఆకస్మిక తనిఖీలు
- అపరిశుభ్రంగా ఉన్నవాటికి నోటీసులు, జరిమానా
- డొమిస్టిక్ సిలిండర్లు వాడకంపై కమిషనర్ ఆగ్రహం



తుక్కుగూడలోని హోటల్‌లో తనిఖీలు చేస్తున్న కమిషనర్ వాణిరెడ్డి

బడంగ్‌పేట, జనవరి 7: తుక్కుగూడ మున్సిపల్ పరిధిలోని పలు హోటళ్లపై కమిషనర్ ఎ.వాణిరెడ్డి సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. శ్రీశైలం ప్రధాన రహదారిపై ఉన్న హోటళ్ల తనిఖీల్లో కనీస నిబంధనలు పాటించకుండా అపరిశుభ్రంగా ఉన్న విషయాన్ని చూసిన కమిషనర్.. హోటల్ యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కుళ్లిన ఆహార పదార్థాలు ఎలా వినియోగిస్తున్నారని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా హోటల్స్ నడిపిస్తున్నారని మండిపడ్డారు. హోటల్స్ అపరిశుభ్రంగా ఉంటే వ్యాధులు రాకుండా ఉంటాయా అని అన్నారు. వంట గదులు అధ్వానంగా ఉన్నట్లు గుర్తించారు. అపరిశుభ్రంగా ఉన్న దృశ్యాలను చూసి ఆమె విస్తుపోయారు. ఫ్రిడ్జీలలో నిల్వ ఉంచిన ఆహారం కుళ్లిపోయినట్లు గుర్తించారు. వ్యాపార లైసెన్స్, లేబర్ లైసెన్స్, ఫుడ్ లైసెన్స్‌లు లేకుండా ఎలా నడిపిస్తున్నారని ప్రశ్నించారు. చాలా మంది హోటళ్ల యజమానులకు లైసెన్స్ లేనట్లు ఆమె గుర్తించారు. అపరిశుభ్రంగా ఉన్న హోటళ్ల యజమానులకు నోటీసులు జారీ చేశారు. కొంత మంది యజమానులకు రూ.5వేలు జరిమానా వేశారు. డొమిస్టిక్ సిలిండర్లు వాడుతున్నట్లు గుర్తించారు. ఇక నుంచి డొమిస్టిక్ సిలిండర్లు వాడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. 24 గంటల్లో హోటళ్లను పరిశుభ్రంగా చేసుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. మరోసారి ఇలాంటి సంఘటనలు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పర్వతాలు, కమల్లేష్ తదితరులు ఉన్నారు.

# అధ్వానంగా లెనిన్ నగర్ ప్రధాన రహదారి



కంకరతేలి గుంతలమయంగా మారిన రోడ్లతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా సంబంధిత అధికారులు స్పందించడంలేదని పలువురు వాపోతున్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. అసలు రోడ్డు ఇరుకు.. ఆపై గుంతల మయం... దీంతో ప్రతీరోజు ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే నరకంగా ఉంటుంది..స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి .. రహదారికి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించినా వారు పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – బడంగ్‌పేట, జనవరి 7

## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే బండారి



కల్యాణలక్ష్మి చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి

చర్లపల్లి : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్‌కు చెందిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ అర్హులకు కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లబ్ధిదారులు పథకాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, వివిధ విభాగాల అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్‌రెడ్డి, నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, బొడిగె ప్రభుగౌడ్, మైలారం బాల్‌నర్సింహ, బత్తుల శ్రీకాంత్‌యాదవ్, బంకు శ్రీను, పాండు ముదిరాజ్, శ్రీనివాస్, ఇక్బాల్, మల్లయ్య పాల్గొన్నారు.

### కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మల్లాపూర్ : పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆసరాగా ఉంటాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. కార్పొరేటర్లు స్వర్ణరాజు శివమణి, బొంతు శ్రీదేవితో కలిసి కాప్రా మండల పరిధిలోని 75 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి గత ప్రభుత్వం ఇచ్చిన లక్ష 116 రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుచరిత, కార్పొరేటర్లు స్వర్ణరాజు శివమణి, బొంతు శ్రీదేవి యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.